పీహెచ్‌ఎస్‌లో అందని వైద్యసేవలు

- ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరత
- డిప్యుటేషన్‌పై వెళ్లిన పలువురు ఉద్యోగులు
- ఉన్న వారిపై మరింత భారం
- ఇబ్బందులు పడుతున్న రోగులు

గుర్రంపోడు : ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సరైన సిబ్బంది లేక వైద్య సేవలు సరిగా అందడం లేదు. కొందరు డిప్యుటేషన్లపై వెళ్లగా మరికొందరు బదిలీపై వెళ్లారు. 24గంటల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యాధికారులకు సేవలందించాల్సి ఉండగా ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ పనిచేసే సీహెచ్‌ఓ వెంకట్‌రెడ్డి ఐదేళ్లుగా డిప్యూటేషన్‌పై హైదరాబాద్ అబ్దుల్లాపూర్‌మెట్టులో, సీహెచ్ఎస్ శారదాకుమారి మిర్యాలగూడెంలో , సూపర్‌వైజర్ ఉపేందర్ నల్లగొండలోని మాన్యంచెల్కలో, ఎమ్‌ఎల్‌టీ సుజీత్ నల్లగొండలోని టీహబ్‌లో, అటెండర్ లక్ష్మీకాంత్ నల్లగొండలోని డీఎంహెచ్‌ఓ కార్యాలయంలోనూ డిప్యుటేషన్‌పై వెళ్లి విధులు నిర్వర్తిస్తున్నారు. ఇటీవల విధుల్లో చేరిన మరో వైద్యాధికారి డాక్టర్ జమీర్ మునుగోడుకు డిప్యుటేషన్‌పై వెళ్లారు. సిబ్బంది లేక అన్ని విభాగాల్లో విధులు నిర్వహించేవారు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



ప్రాథమిక ఆరోగ్యకేంద్రం

ఉద్యోగులపై పనిభారం

పీహెచ్‌ఎస్‌లో పలువురు డిప్యుటేషన్‌పై వెళ్లడంతో ఉన్న ఉద్యోగులపై పనిభారం పెరిగింది. దీంతో ఇక్కడకు విధులు నిర్వహించేందుకు వేరే చోటు నుంచి బదిలీపై ఉద్యోగులు రావడానికి వెనుకాడుతున్నారు. ఇటీవల నల్లగొండ నుంచి డిప్యుటేషన్‌పై వెళ్లిన స్టాఫ్ నర్స్ మళ్లీ రావడంతో ఎట్టకేలకు ఆరోగ్యకేంద్రంలో రాత్రి వేళ రోగులకు సేవలు అందుతున్నాయి. డిప్యుటేషన్లపై పలుమార్లు మండల సభలో ప్రజాప్రతినిధులు ప్రశ్నించడంతో వాటిని రద్దు చేయాలని తీర్మానం చేసి ఉన్నతాధికారులకు పంపించారు. ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు డిప్యూటేషన్లపై విషయమై పలుమార్లు ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖామంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారు.

ఉన్నతాధికారులకు నివేదించాం



ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సిబ్బంది కొరతను ఉన్నాతాధికారుల దృష్టికి తీసుకవెళ్లాం. డిప్యూటేషన్లతో సిబ్బంది కొరత సమస్యగా మారింది. గ్రామీణ ప్రాంత సేవలు అందించే కంట్రాక్టు సిబ్బంది సేవలను వినియోగించుకుని రోగులకు వైద్య సేవలు అందిస్తున్నాం.

– భవానీ చక్రవర్తి, వైద్యాధికారి

బీఆర్‌ఎస్ కార్యకర్తలకు అండగా పార్టీ

హాలియా : పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్తకు బీమా సౌకర్యం కల్పించి వారి కుటుంబాలకు బీఆర్‌ఎస్ అండగా నిలుస్తోందని సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. అనుముల మండలంలోని పంగవానికుంట గ్రామానికి చెందిన సురబీ శ్రీను, జింకల నగేష్ ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతి చెందారు. మృతి చెందిన కార్యకర్తలకు బీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందునా ఒక్కొక్కరికి మంజూరైన రూ.2లక్షల ప్రమాదబీమా చెక్కులను ఎమ్మెల్యే నోముల భగత్ ఆదివారం బాధిత కుటుంబాల ఇంటికి వెళ్లి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి యనమల సత్యం, ఎంపీటీసీ వెంకటయ్య, హాలియా పట్టణ అధ్యక్షుడు ముత్యాలు, డైరెక్టర్ సురభి రాంబాబు, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పంగ లక్ష్మణ్, వెంకటనారాయణరెడ్డి, యల్లయ్య, నరేష్, అఖిల్, రమేష్, అంజి, బుచ్చిరాములు, వెంకటేశ్వర్లు, సైదులు, వెంకన్న తదితరులు ఉన్నారు.



హాలియా : గిరిజన సంఘం మహాసభ కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భగత్

మహాసభల కరపత్రాల ఆవిష్కరణ

తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభల ఆహ్వాన సంఘం కరత్రాలను ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆలిండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బిక్షానాయక్, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్‌నాయక్, కౌన్సిలర్ ప్రసాద్ నాయక్, డాక్టర్ పాండునాయక్‌తో కలిసి ఎమ్మెల్యే నోముల భగత్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మంగ్తానాయక్, నాయకులు మునినాయక్, బాలాజీ నాయక్, సక్రునాయక్, రమేష్ నాయక్, జవహార్‌నాయక్ ఉన్నారు.

క్లుప్తంగా

సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెంలో శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం 20వ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పాల్గొని అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు తిప్పన విజయసింహారెడ్డి, జూలకంటి రంగారెడ్డి, ఆలయ ధర్మకర్తలు గుండప్పనేని మాదవరావు మని దంపతులు, నాయకులు ఏడుకొండలు, పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణ, శ్రీధర్, సర్పంచ్ బారెడ్డి అశోక్‌రెడ్డి, దుర్గా, జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి, నాగమణి, రమేష్‌బాబు, ఫణి, భరణి పాల్గొన్నారు.

గిరిబాబుకు నివాళి

నిడమనూరు : సంపూర్ణ తెలంగాణ కోసం ఆత్మత్యాగం చేసిన యువకుడు పిల్లి గిరబాబు అని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మండలంలోని ముకుందాపురంలో ఆదివారం వర్ధంతి సందర్భంగా పిల్లి గిరిబాబు విగ్రహానికి ఎమ్మెల్యే నోముల భగత్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపీపీ జయమ్మ, మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ రామలింగయ్య, సర్పంచ్ శేశ శంకర్, యాదయ్య, సలీం, పిల్లి సైదయ్య, ఆర్య కొయ్యల తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం, మైనార్టీ సంఘం అధ్యక్షుడిగా రషీద్



డిండి : పట్టణ ముస్లిం, మైనార్టీ నూతన కమిటీని గౌరవ అధ్యక్షుడు పీర్ మహ్మద్ అధ్యక్షతన ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా మహ్మద్ రషీద్, ఉపాధ్యక్షులుగా షేక్‌అన్వర్, మహ్మద్ అబ్దుల్లా, కార్యదర్శిగా షబ్బీర్, సహాయకార్యదర్శిగా మహ్మద్ సోహెల్, ప్రచారకార్యదర్శిగా మోయిన్, కోశాధికారిగా మహ్మద్ అబ్దుల్ జజవ్వాద్, ముఖ్య సలహాదారులుగా ఖలీం, నీరంజన్, సిరాజ్, నసీర్, అబ్దుల్ ఖయ్యూంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రషీద్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ముస్లిం, మైనార్టీల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు.

అలరించిన నాటక ప్రదర్శన



నాటకాన్ని ప్రదర్శిస్తున్న కళాకారులు

పెద్దవూర : మండలంలోని చింతపల్లి గ్రామంలో శ్రీశ్రీ దున్న ఇద్దాస్ ఆరాధన మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి గ్రామస్తులు శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి నాటకాన్ని ప్రదర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు నాటక ప్రదర్శనకు కావాల్సిన సెట్టింగ్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. రాత్రి 9గంటలకు ప్రారంభమైన నాటకం వేకువ జామున 5గంటలకు పూర్తయింది. వీరంతా ప్రత్యేకంగా నాటక ప్రదర్శనలో శిక్షణ పొంది ప్రత్యేక వస్త్ర ధారణతో పద్యాలు పాడుతూ నాటకాన్ని ప్రదర్శించారు. పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై నాటకాన్ని వీక్షించారు.

సినీ నటుడు తారకరత్నకు నివాళి



తారకరత్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీడీపీ ఇన్‌చార్జ్ అరుణ్‌కుమార్

హాలియా : సినీ నటుడు నందమూరి తారకరత్నకు నాగార్జున సాగర్ నియోజకవర్గ టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో టీడీపీ నేతలు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అరుణ్‌కుమార్ తారకరత్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ అనుముల, తిరుమగిరి, నిడమనూరు మండలాల అధ్యక్షులు ఉడ్తూరి నర సింహారెడ్డి, సైదయ్య, మంద తిరుపతి, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు దుబ్బ రాంబాబు, సీనియర్ నాయకులు రమణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు వేముల రామస్వామి, ముజ్జ రవి, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

భక్తి భావాన్ని అలవర్చుకోవాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలని ఉమ్మడి నల్ల గొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. మండలంలోని రాజవరం శివారులో గల మల్లప్పాయ శివాలయంలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణమహోత్సవంలో ఆయన పాల్గొని స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోటిరెడ్డి మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. చరిత్ర కలిగి ఉండి పురాతనమైన ఆలయాలను గుర్తించి అధిక నిధులను కేటాయిస్తూ ప్రభుత్వం వెలుగులోకి తీసుకొస్తుందన్నారు. గత పాలకుల పాలనలో ఆలయాల అభివృద్ధికి పెద్దపీట వేయలేదని బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత యాదాద్రి, కొండగట్టు ఆంజనేయస్వామిలాంటి ఆలయాలకు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బొల్లేపల్లి రమణరాజు, మాజీ ఎంపీపీ సలహాదారుడు పెద్దిరాజుయాదవ్, కొత్తపల్లి పీఏసీఎస్ డైరెక్టర్ దేశ్య బాలు నాయక్, మాజీ సర్పంచ్ సఫావత్ రంగసాయి నాయక్, అద్దాల మల్లయ్య, పాదిల మల్లయ్య, నాగార్జున్, లాలు నాయక్ పాల్గొన్నారు.



మల్లప్పాయ శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : దేవరకొండ నియోజకవర్గ పరిధిలో పలు బీటీ రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు. ఆదివారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కింద రూ.27.05కోట్లు బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం జీఓ నంబర్ 34ను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. రూ..3.90కోట్లతో దేవరకొండ పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి నసర్లబండ మీదుగా గొలగూడ వరకు, రూ.2.34కోట్లతో దేవరకొండ మండలం మహబూబ్‌నగర్ పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి ఆర్ అండ్‌బీ రోడ్డు మీదుగా వెంకట్‌తండా వరకు, చందంపేట మండలం యాపలబావితండా పీడబ్ల్యూడీ రోడ్డు నుండి బండమీదితండా, వెంకట్‌నాయక్‌తండా, చెంచుకాలనీ వరకు రూ.3.12కోట్లు, పోలణ్యనాయక్ జెడ్పీ రోడ్డు నుంచి బోడబండ వరకు రూ.2.73కోట్లు, యాపలబావితండా పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి కొర్రోని తండా వరకు రూ.1.56కోట్లు, యాపలబావి పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి చింత్రియాల మీదుగా పెద్దమూల వరకు రూ.4.83కోట్లు, నేరెడుగొమ్ము మండలం కాచరాజుపల్లి పీడబ్ల్యూడీ నుంచి చర్లతండా మీదుగా ఉప్పుగండితండా, పడమటితండా, పీర్లచావిడితండా, పిల్లిగుండ్లతండా వరకు రూ.2.73కోట్లు, కాచరాజుపల్లి పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి కేతేపల్లి వరకు రూ.1.7కోట్లు, చింతపల్లి మండల పరిధిలోని మాల్ పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి బోటిమీదితండా వరకు రూ.1.17కోట్లు, కొండమల్లేపల్లి మండలం మహబూబ్‌నగర్ పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి జేత్యతండా వరకు రూ.1.17కోట్లు, జ్యోతిపురితండా నుంచి అంబోతు మేగ్యతండా వరకు రూ.93లక్షలు, పెద్దమునిగల్ పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి ఇస్లావత్‌తండా వరకు రూ. 1.4కోట్లు బీటీ రోడ్ల నిర్మాణాలకు మంజూరైనట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ఎంపీపీ జాన్‌యాదవ్, జెడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, పున్న వెంకటేశ్వర్లు, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం

నిడమనూరు : మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని ముప్పారం, తుమ్మడంలో ఆదివారం నిర్వహించిన శివపార్వతుల కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే నోముల భగత్ పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, ఎంపీపీ జయమ్మ, ఆయా ఆలయాల చైర్మన్‌లు లింగప్ప, వెంకటరమణ, భాస్కరి నాగేంద్రనారాయణ, సర్పంచ్ శ్రీను, బైరెడ్డి సత్యనారాయణరెడ్డి, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

యాచారం ఆలయంలో..

హాలియా : మండలంలోని యాచారం గ్రామంలో శంభు లింగేశ్వరస్వామి ఆలయాన్ని ఆదివారం సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ పెద్దులు, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, సర్పంచ్ రాములు, ఆలయ చైర్మన్ ఇట్రాజు శ్రీను, ఆలయ డైరెక్టర్లు, నాయకులు కాసాని జానయ్య, వేముల కోటయ్య, జానయ్య,, వి.రామయ్య, చెదురుబెల్లి రాములు, కోట వెంకన్న, కె.నాగయ్య, కృష్ణ శంకర్, రవి పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని రాజవరం శివారులోని మల్లప్పాయ శివాలయంలో అర్చకుల వేదమంత్రోచ్ఛరనల మధ్య ఆదివారం శివపార్వతుల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం కాకతీయుల నాటి పురాతనమైన దేవాలయం కావడంతో పాటు, స్వామివారు స్వయంభువు కావడంతో భక్తులు కల్యాణానికి వేల సంఖ్యలో హాజరయ్యారు. నియోజకవర్గంలో ఆయా మండలాల నుంచి భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. భక్తులు శనివారం రాత్రి కరెంట్ లైటింగ్ ప్రభల ఊరేగింపుతో ఆలయానికి చేరుకొని జాగారం చేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బొల్లేపల్లి రమణరాజు, రాజవరం సర్పంచ్ పోలేపల్లి సైదమ్మఆంజనేయులు, అద్దాల మల్లయ్య, నర్సింహాచారి, కృష్ణయ్య, పిచ్చంరాజు, రామాచారి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివపార్వతుల కల్యాణం

హాలియా : మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా అనుముల మండలంలోని పేరూర్ గ్రామంలోని స్వయంభూ శ్రీ సోమేశ్వర ఆలయంలో స్వామి వారి కల్యాణాన్ని ఆదివారం తెల్లవారుజామున ఘనంగా నిర్వహించారు. అర్చక పండితుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణ నడుమ స్వామివారి కల్యాణ తంతు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కల్యాణాన్ని తిలకించారు. భక్తులు శివపార్వతులను దర్శించుకొని తమ మొక్కులను తీర్చుకుని కానుకలను సమర్పించారు. శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజా, అర్చన, అభిషేకాలు నిర్వహించారు.



హాలియా : యాచారంలో శంభులింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

పెద్దవూర : మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని బట్టుగూడెం గ్రామంలోని శ్రీ ఇష్ట కామేశ్వర స్వామి దేవాలయంలో శివపార్వతుల కల్యాణం వేదపండితుల మంత్రోచ్చరణలతో ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంనుంచి శివపార్వతుల ఉత్సవ విగ్రహాలు, స్వామివార్లకు నూతన పట్టువస్త్రాలను ఎమ్మెల్యే నోముల భగత్ డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా దేవాలయానికి తీసుకునివచ్చారు. అనంతరం అన్నదానం చేశారు. శుక్రవారం అర్ధరాత్రి శివుడికి అభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కోటిరెడ్డి పాల్గొని అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు అనంతరామ శర్మ, సూర్యనారాయణశర్మ, జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, చంద్రారెడ్డి, ఎంపీటీసీ మహాలక్ష్మీముత్యాల్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, దేవాలయ చైర్మన్ వెంకట్‌రెడ్డి, శేషిరెడ్డి, నాగిరెడ్డి, గోవిందరెడ్డి, సత్యనారాయణరెడ్డి, శంకర్ రెడ్డి, దేశ్‌కుమార్,శంకర్, రామాంజిరెడ్డి, రామాంజి రెడ్డి, విజయేందర్‌రెడ్డి, విజయ్‌రెడ్డి పాల్గొన్నారు.



పెద్దవూర : బట్టుగూడెంలో శివపార్వతుల కల్యాణానికి హాజరైన భక్తులు

కనుల పండువగా కల్యాణం

చింతపల్లి : మండల పరిధిలోని నెల్వలపల్లి గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున మల్ల న్న స్వామి కల్యాణం, మండల కేంద్రంలోని రాజరాజేశ్వరస్వామి దేవాలయంలో శివపార్వతుల కల్యాణం ఆదివారం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కల్యాణ కార్యక్రమంతో పాటు చిన్న పేరు(పువ్వుల పేరు), ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను ఆలయ కమిటీలు ఘనంగా నిర్వహించాయి. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాంస్కృతికి కార్యక్రమాలు, కోలాటాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నట్వ గిరిధర్, అంగిరేకుల నాగభూషణం, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరి : మలప్పాయ శివాలయంలో..

అగ్నిగుండాలు

మిర్యాలగూడ : వేములపల్లి మండల కేంద్రంలోని శ్రీపార్వతీరామలింగేశ్వరస్వామి దేవాలయం వద్ద స్వామివారి అగ్నిగుండాలను వేదపండితులు ఉగ్రదండి హరిప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏర్పాటు చేసిన అగ్నిగుండాల్లో భక్తులు నడుచుకుంటూ వెళ్లారు. అనంతరం స్వామివారిని గ్రామంలోని వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. మధ్యాహ్నం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిర్ర మల్లయ్య, ఎంపీటీసీ చైతన్య, మునీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ యువతకు ఆదర్శం

హాలియా : ఛత్రపతి శివాజీ ఆశయాలు నేటి యువతరానికి ఆదర్శం కావాలని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. ఆర్యక్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో ఛత్రపతి శివాజీ 393వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు వేర్వేరుగా హాజరయ్యారు. పట్టణంలోని ప్రధాన సెంటర్‌లో ఉన్న శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. అనంతరం ఆర్యక్షత్రియ సంఘం నాయకులు హాలియా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చంద్రారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నిడమనూరు మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మున్సిపల్ కౌన్సిల్ ఫోరం జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ముత్యాలు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు శ్రీను, ఓబీసీ అధ్యక్షుడు ఆంజనేయులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



హాలియాలో శివాజీ విగ్రహం వద్ద కత్తి చేతబూనిన ఎమ్మెల్యే నోముల భగత్



మిర్యాలగూడలో హిందూ వాహిని ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న కార్యకర్తలు

మిర్యాలగూడ టౌన్ : ఛత్రపతి శివాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. ఆదివారం హిందూ వాహిని ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ చిత్రపటంతో శోభాయాత్రను పట్టణంలో భారీగా నిర్వహించారు. అనంతరం సాగర్ రోడ్డులోని ఛత్రపతి శివాజీ అడ్డ వద్ద ఛత్రపతి శివాజీ 393వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ్ బంటు జనార్దన్, హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు పెద్దబోయిన రామకృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ నగర కార్యనిర్వహ్ వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటరమణ, పురుషోత్తంరెడ్డి, రతన్‌సింగ్‌నాయక్, కరుణాకర్, మధన్‌మోహన్, మధు, రాజేష్, నాగరాజు, ఉదయ్, తిరుపతి, మధు, జగన్, రామకృష్ణ ఉన్నారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు

దేవరకొండ : ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఆదివారం ఆలిండియా సమతా సైనిక్ దళ్, వీహెచ్‌పీఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి పలువురు వక్తలు మాట్లాడారు. శివాజీ మహారాజ్ బహుజన చక్రవర్తి అని, ఆయన స్ఫూర్తితో బహుజనులదరూ ఏకం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బుర్రి వెంకన్న, డాక్టర్ రాజారావు, నాయకులు చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, కంబాలపల్లి వెంకటయ్య, ఎర్ర ఆంజనేయులు, రాజేశ్వరి, చిన అంజయ్య ఉన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో..

బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం దేవరకొండ పట్టణంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడారు. ఈ సందర్భంగా బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజారావు, ప్రకాశ్, శ్రీను, ఇమ్రాన్, లలిత, శ్రీరాములు పాల్గొన్నారు.

గుర్రంపోడు : మండలంలోని కొప్పోలు గ్రామంలో ఆదివారం శివాజీ జయంతి సందర్భంగా ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బహుజనులు సంక్షేమం కోరడంలో ఛత్రపతి శివాజీ ఆద్యుడన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధికార ప్రతినిధి బైరు బలరాములు, వల్కి చంటి, మామిడి వినోద్, కొత్త నాగరాజు, జోగు మల్లికార్జున్, వల్కి మంగయ్య, శంకర్, పెద్ద వెంకటేశ్వర్లు , సాయిరెడ్డి పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : శివాజీ సేవా సమితి ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఆదివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత ఊరు ఆంజనేయస్వామి దేవాలయం నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణ పురవీధుల గుండా ఛత్రపతి శివాజీ విగ్రహంతో ర్యాలీ సాగింది. ఈకార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



దేవరకొండలో..



కొప్పోలులో..



కొండమల్లేపల్లిలో..

సేవాలాల్ జయంతిని విజయవంతం చేయాలి

హాలియా : పట్టణంలోని బంజార భవన్ స్థలంలో ఈనెల 22న నిర్వహించనున్న సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఆలిండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కేతావత్ బిక్షానాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని విశ్రాంత అతిధి గృహంలో సేవలాల్ జయంతి వేడుకల కరపత్రాలను ఆ సంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బంజారా భవన్ కోసం ఇచ్చిన రెండు ఎకరాల స్థలంలో ఈనెల 22న ఉదయం 10.30 గంటలకు సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను జరుపుకోనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గ కోశాధికారి సక్రూనాయక్, తెలంగాణ గిరిజన సంఘం నాయకులు కుర్ర శంకర్‌నాయక్, గిరిజన సంఘం నాయకులు బాలాజీ నాయక్, ముని నాయక్, సర్దార్‌నాయక్, నరేష్‌నాయక్, పాండునాయక్, బాలునాయక్, డాక్టర్ మోతీలాల్, మల్లికార్జున్‌నాయక్, ప్రసాద్‌నాయక్, మంగ్తా నాయక్, అశోక్ నాయక్ పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న బంజారా సేవాసంఘం నాయకులు

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



మందులు పంపిణీ చేస్తున్న జేవీవీ ప్రతినిధులు

మిర్యాలగూడ టౌన్ : స్వచ్ఛందంగా నిర్వహించే వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జన విజ్ఞాన వేదిక–మిర్యాలగూడ ప్రతినిధులు పాదూరి రమణారెడ్డి, అమరయ్యలు కోరారు. ఆదివారం పట్టణంలోని హౌసింగ్‌బోర్డులోని నవజీవన్ హైస్కూల్‌లో జేవీవీ ఆధ్వర్యంలో ఫీట్స్, మూర్చా, పక్షవాతం, బీపీ, షుగర్ వంటి పరీక్షలను ప్రముఖ న్యూరోఫీజిషియన్ డాక్టర్ గోపాలం శివన్నారాయణ, కోమలి నిర్వహించారు. ఈ శిబిరంలో 280మంది రోగులకు పరీక్షలను నిర్వహించారు. అనంతరం రోగులకు రెండు నెలలకు సరిపడా మందులను యశోద ట్రస్ట్ సహకారంతో పాదూరి రామచంద్రారెడ్డి పంపిణీ చేశారు. ఈ శిబిరంలో వలంటీర్లు బీవీ రంగారెడ్డి, భిక్షమయ్య, మోహన్, పి.వెంకటయ్య, నెమ్మాది వెంకటేశ్వర్లు, నసీమా, ఎండి ఉస్మాన్‌అలీ తదితరులున్నారు.

ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడికి సన్మానం

త్రిపురారం : మండలంలోని పెద్ద దేవులపల్లి గ్రామానికి చెందిన అంబటి సోమన్న నల్లగొండ జిల్లా ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడిగా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో ఆదివారం మండలంలోని పెద్ద దేవులపల్లిలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఆ గ్రామంలోని మత్స్య సంఘం కార్యాలయంలో ఆ సంఘం సభ్యులు పూలగుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గంగ పుత్రులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఐఎన్‌టీయూసీ నూతన అధ్యక్షుడు అంబటి సోమన్న మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పెద్దదేవులపల్లి మత్స్య సంఘం అధ్యక్షుడు సింగం ముత్తయ్య, అంబటి సైదులు, అంబటి లక్ష్మీ నారాయణ, అంబటి నాగేందర్, సింగం వెంకన్న, సింగం అంజయ్య, అంబటి అప్పయ్య, సింగం సైదులు పాల్గొన్నారు.



పెద్దదేవులపల్లిలో అంబటి సోమన్నను సన్మానిస్తున్న గంగపుత్ర సంఘం సభ్యులు